


దేవరకద్ర: కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

# కాంగ్రెస్‌ను బొందపెడుదాం

- ఇంట్లో కూర్చున్న వారికి ఓటు వేయాలా ?
- చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, నవంబర్ 9 : పని చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగితే ఆ పార్టీని బొంద పెట్టాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పామాపురం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి మాట్లాడుతూ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని చూసి తాము ధైర్యంగా ఓట్లు అడుగుతున్నామన్నారు. కాంగ్రెస్ వస్తే రాష్టంలో అంధకారం నెలకుంటుందని, పక్కన కర్ణాటక రాష్ట్రంలో ఆరు నెలలకే చేతులెత్తిసి రైతులను కష్టల్లోకి నెట్టిందన్నారు. సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారంటే మాట తప్పరని, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అభివృద్ధిని చూసి ప్రదీప్‌కుమార్‌గౌడ్ అనుచరులు నరోత్తంరెడ్డి, రాఘువేందర్‌గౌడ్, జనార్దన్‌గౌడ్, కావలి రాజేశ్వర్, గోపాల్, మహేశ్, శ్రావణ్‌కుమార్‌రెడ్డితోపాటు బీజేపీ నాయకులు ఆనంద్‌గౌడ్, 150 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, ఎంపీపీ గుంతమౌనిక, జన్నుపద్మావతి, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, విశ్వేశ్వర్, ప్రశాంత్, బాలకృష్ణ, కొండారెడ్డి, భీంరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, గోవిందునాయుడు ఉన్నారు.

### రాష్ట్రంలో మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

దేవరకద్ర, నవంబర్ 9 : రాష్ట్ర ప్రజలు ప్రతి పక్ష నాయకుల కల్లబొల్లి మాటలను నమ్మేస్థితిలో లేరని, మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ వేసి న అనంతరం కార్యకర్తలతో స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏర్పాటు చేసి న కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడా రు. ముచ్చటగా మూడోసారి తెలంగాణ సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపడుతారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త ఎన్నికల సందర్భంగా 20 రోజులు గ్రామాల్లో కష్టపడి పని చేస్తే ఐదు సంవత్సరాలపాటు ప్రతి కార్యకర్త కు తాను అండగా ఉంటానన్నారు. ప్రతి కార్యకర్త గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి ఈ సారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వా త ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులకు సరైన సమయంలో రైతుబంధు అందుతుండటం తో రైతులు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ నాయకులు చూడలేకపోతున్నారని అవేదన వ్యక్తం చేశా రు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వంపై ఎన్ని అరోపణలు చేసిన ప్రజలు నమ్మడం లేదని ఎన్ని

జిమికులు



అన్నాసాగర్‌లో తల్లి వరలక్ష్మితో ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

చేసిన

తెలంగాణలో

మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తాందన్నారు. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.



కొత్తకోట : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు



దేవరకద్రలో గులాబీ మయంగా మారిన రోడ్లు

### అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు, వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెపెవని అబద్దాలేన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ స్వర్ణమ్మ, ఎంపీపీలు రమాదేవి, గుంతమౌనిక, భీంరెడ్డి, కదిరేశేఖర్ రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయవెంకటేశ్, సహాకర సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, మూడా డైరెక్టర్ రాజు, మండలాధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, మండల కోఆప్షన్ ఖదీర్‌పాషా, నాయకులు ప్రదీప్‌కుమార్ గౌడ్, శ్రీకాంత్‌యాదవ్, కొండారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, రంగయ్యగౌడ్, సత్యంసాగర్, వెంకటేశ్, బాలరాజు, భాస్కర్‌రెడ్డి, శివనంద్, చాల్మరెడ్డి,యుగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### గులాబీ మయంగా దేవరకద్ర

మూసాపేట, నవంబర్ 9 : బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం నామినేషన్ సందర్భంగా దేవరకద్ర గులాబీ మయంగా మారింది. ఎమ్మెల్యే ఆల నామినేషన్ వేయనున్నట్లు బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆల కాన్ఫరెన్స్ ద్వారా ఫోన్‌కాల్ మాట్లాడుతూ నాయకులకు సమాచారం ఇచ్చారు. దీంతో నియోజకవర్గ కేంద్రంతోపాటు భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల, కొత్తకోట, మదనాపూర్, చిన్నచింతకుంట, కౌకుంట్ల మండలాల నుంచి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నాసాగర్ నుంచి మూసాపేట వేముల స్టేజీ జాతీయ రహదారిపై ఉన్న ఆంజనేయస్వామి ఆలయం నుంచి దేవరకద్రకు వెళ్లారు. నామినేషన్ అనంత రం దేవరకద్రలో కుటుంబ సభ్యులు, కార్యకర్తలు గెలుపు శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడి నుంచి భారీ ఊరేగింపుతో ర్యాలీ నిర్వహించారు. దీంతో దేవరకద్ర పట్టణం అంతా గులాబీ మ యంగా మారింది. తనపై ఉన్న అభిమానంతో వచ్చిన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

## పిలిస్తే పలికే నాయకుడు ఎమ్మెల్యే ఆల

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 9 : ఏ ఆపదలో ఉన్నా.. ఏ సమయంలోనైనా పిలిస్తే పలికే నాయకుడు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అని అడ్డాకుల వైస్ ఎంపీపీ రాధిక, పెద్దమునగల్‌చేడ్ సర్పంచ్ నల్లమద్ది విజయలక్ష్మి అన్నారు. అలాంటి మంచి వ్యక్తికి మద్దతుగా ప్రతి కుటుంబం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందామని గురువారం అడ్డాకుల మండలంలోని శాఖాపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మద్దతుగా ప్రచారం చేశారు. ముందుగా గ్రామంలోని ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, జరుగుతున్న ప్రగతిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ జయన్నగౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ మహిళా మండలాధ్యక్షుడు సుజాత, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకద్ర, నవంబర్ 9 : రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ఏడీఏ యశ్వంత్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు, మండలంలోని డోకూర్‌లో దేవరకద్ర సహకరా సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ గ్రేడ్ ఏ రకం ధాన్యం క్వింటాకు రూ.2,203లు, సీధారణ రకం రూ.2,103లు చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాధికారి రాజేంద్ర ఆగర్వల్, మార్కెట్ కార్యదర్శి జయలక్ష్మి, సహకార సంఘం సీఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

మదనాపురం, నవంబర్ 9 : ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్క రూ పాటించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై మురళి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు సహకరించాలన్నారు.



మదనాపురంలో కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

# నేటి నుంచి రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీ

- పాల్గొననున్న పది జిల్లాల జట్లు
- పోటీలను ప్రారంభించనున్న కలెక్టర్

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 9 : శుక్రవారం నుంచి ఈనెల 12వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో స్కూల్‌గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-19 బాల, బాలికల హ్యాండ్‌బాల్ టోర్నీ నిర్వహించనున్నారు. గురువారం స్టేడియం మైదానంలో టోర్నీ ఏర్పాట్లను అండర్-19 సెక్రటరీ పాపిరెడ్డి, టోర్నీ ఆర్గనైజర్ జీయావుద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ అండర్-19 సెక్రటరీ పాపిరెడ్డి మాట్లాడుతూ టోర్నీలో పది జిల్లా జట్లు పాల్గొంటాయని, 320 మంది క్రీడాకారులు, 40మంది కోచ్, ఆఫీషియల్స్ హాజరుకానున్నట్లు తెలిపారు. బాలికలకు చైతన్య స్కూల్, బాలురలకు మాడల్ హైస్కూల్‌లో వసతి, స్టేడియంలో భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ రవినాయక్ ముఖ్య అతిథిగా హాజరై సాయంత్రం 4 గంటలకు టోర్నీని ప్రారంభిస్తారని తెలిపారు. ఆదేవిధంగా డీఐఈవో వెంకటేశ్వర్లు, డీఈవో రవీందర్, హెచ్‌సీఎం అధ్యక్షుడు, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్‌మోహన్‌రావు హాజరుకానున్నట్లు తెలిపారు.

### జట్టు వివరాలు..

బాలుర జట్టు : రోహిత్, సమీ, ధన్‌రాజ్‌గౌడ్, అబ్దుల్‌జూనేద్, షానవాజ్, అభిషేక్, అజయ్, చరిత్‌రెడ్డి, జాన్‌పాల్, సమీరుద్దీన్, నరేశ్‌పవర్, సమీర్‌హుస్సేన్, రోహిత్, అశోక్, శివకుమార్, అకిల్‌కుమార్.

### కేరళకు బయలుదేరిన విద్యార్థులు

పాలమూరు, నవంబర్ 9 : పాలమూరు విశ్వవిద్యాలయ విద్యార్థులు ఈనెల 13 నుంచి 18వ తేదీ వరకు కేరళలో జరగనున్న భాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌కు పీయూ విద్యార్థులు గురువారం బయలుదేరారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పీయూ ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గిరిజామంగతాయారు క్రీడా టీషర్ట్సను అందించి దిశ నిర్దేషాలను చేశారు.

## నాలుగు నామినేషన్లు దాఖలు

దేవరకద్ర, నవంబర్ 9 : దేవరకద్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం దేవరకద్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నాలుగు నామినేషన్లు దాఖలు చేసినట్లు దేవరకద్ర రిటర్నింగ్ అధికారి నటరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూత్పూర్ మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా, హైదరాబాద్‌కు చెందిన కథలయ్య విద్యార్థుల రాజకీయ పార్టీ నుంచి, భూత్పూర్ గ్రామానికి చెందిన ఎల్లయ్య ప్రజాఏక్తా పార్టీ నుంచి నామినేషన్ వేశారు. అదే విధంగా దేవరకద్రకు చెందిన బండ కేశవరెడ్డి జన శంఖారావం పార్టీ నుంచి నామినేషన్ వేసినట్లు ఆయన తెలిపారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కొత్తకోట, నవంబర్ 9 : మండలంలోని అమడబాకుల మోడల్ స్కూల్, కళాశాలకు చెందిన సాయిస్మృతి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌చారి గురువాం తెలిపారు. అండర్-17 క్రికెట్ పోటీలతోపాటు ఇటీవల నిర్వహించిన అండర్-19 క్రికెట్ పోటీల్లో కూడా సాయిస్మృతి మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థిని వైస్ ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్ అభినందించారు.